# విశాలాంధ్ర
# ప్రకాశం జిల్లా

## చరవాణితోనే కుటుంబ కలహాలు అధికం

**విశాలాంధ్ర-పర్చూరు:** కుటుంబ కలహాలకు అధిక కారణాలు చరవాణి సమస్యతోనే ఉత్పన్నమవుతున్నాయని ఒంగోలు జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి ఎ.భారతి తెలిపారు. స్థానిక రోటరీ భవన్‌లో ఆదివారం పాన్ ఇండియా అవగాహన కార్యక్రమాలలో భాగంగా మెగా న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ఆడ పిల్లలపై వివక్ష చూపరాదని, చట్టాలపై మహిళలు అవగాహనతో ఉండాలన్నారు. బాల్య వివాహాలను ప్రోత్సహించరాదని అన్నారు. వృద్ధుల ఎడల ప్రేమ పూర్వకంగా ఉండాలని, రుణ యాప్‌లను ఆశ్రయించరాదని, సత్వర న్యాయానికి లోక్ అదాలత్‌ల ద్వారా న్యాయ సహాయం పొంద వచ్చునని ప్రధాన న్యాయమూర్తి భారతి తెలిపారు. పర్చూరు కోర్టు సీనియర్ సివిల్ జడ్జి కుముదుని అధ్యక్షతన జరిగిన సదస్సులో ఒంగోలు ఎక్సైజ్ కోర్టు ప్రత్యేక న్యాయమూర్తి ఆర్ వెంకటేశ్వరశర్మ, జిల్లా న్యాయాధికార సంస్థ కార్యదర్శి కె.శ్యామ్‌బాబు, న్యాయవాదుల సంఘం అధ్యక్షులు రావి సత్యనారాయణ, జూనియర్ సివిల్ జడ్జి వి.నాగేశ్వరరావు నాయక్, మార్టూరు, ఇంకొల్లు సిఐలు ఆంజనేయరెడ్డి, సూర్యనారాయణ, ఎస్సైలు జీవీ చౌదరి, రత్నకుమారి, అనిత, అంగన్‌వాడీ కార్యకర్తలు, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

## మంచినీటి ట్యాంక్ నిర్మాణానికి శంకుస్థాపన



**విశాలాంధ్ర-మద్దిపాడు:** వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం గ్రామ స్వరాజ్యం ఏర్పాటులో భాగంగా గ్రామ సచివాలయాలను ఏర్పాటు చేసి పరిపాలనా సౌలభ్యాన్ని సామాన్యులకు అందుబాటులో ఉండే విధంగా ఏర్పాటు చేయడం జరిగిందని ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్ బాబు పేర్కొన్నారు. ఇనమనమెళ్లురు పంచాయతీ శివారు ఎంపీసీ నగర్ లో ఆదివారం మంచి నీటి ట్యాంక్ నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేసారు. మద్దిపాడు ఎంపీపీ వాకా అరుణ కోటిరెడ్డి, జెడ్పీటీసీ తేళ్ల భాగ్యలక్ష్మి, వైస్ ఎంపీపీ పైడిపాటి వెంకటరావు, ఘడియపుడి ఎంపీటీసీ పైనం ప్రభాకర్. సర్పంచ్ ఏకుల ఏడుకొండలు, వైఎస్సార్‌సీపీ నాయకులు గద్దె జాలయ్య, పళ్ళపాటి అన్వేష్ బాబు, వినోద్ కుమార్ పాల్గొన్నారు.

## ఘనంగా జయంత్ బాబు జన్మదినం

**విశాలాంధ్ర-మద్దిపాడు :** టీడీపీ మండల అధ్యక్షులు మండవ జయంత్ బాబు జన్మదిన వేడుకలు పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ముత్తనపల్లి రామ లింగం ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక కార్యాలయ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. కేకు కట్ చేసి అభిమానులకు పంచిపెట్టారు. నాయకులు, కార్యకర్తలు జయంత్‌బాబుకు శుభాకాంక్షలు తెలియజేశారు. రామలింగం మాట్లాడుతూ జయంత్ బాబు ఆయురారోగ్య ఐశ్వర్యాలతో నిండు నూరేళ్లు వర్ధిల్లాలని తనవంతు పార్టీకి కృషి చేయాలని ఆయన అన్నారు. ఎంపీటీసీ దుర్గాభవాని, , రెబ్బవరం ప్రభాకర్, కడియాల రఘు, రావి ఉమామహేశ్వరరావు, దేవబత్తిన ప్రసాద్, చుంచు హరిబాబు, చింతల శ్రీనివాసరావు, సుద్దపల్లిఅనీల్, మార్నేని సుబ్బారావు పాల్గొన్నారు.

## వైఎస్ విగ్రహానికి పాలాభిషేకం

**విశాలాంధ్ర-పెద్దదోర్నాల :** సీఎం జగన్ మోహన్‌రెడ్డి నిర్వహించిన ప్రజా సంకల్ప పాదయాత్ర నేటికి ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆదివారం స్థానిక నటరాజ్ సెంటర్లో వైసిపి మండల కన్వీనర్ గంట రమణారెడ్డి ఆధ్వర్యంలో వైయస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం విగ్రహానికి పాలాభిషేకం చేశారు. తదుపరి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. మండల కన్వీనర్ గంటా రమణారెడ్డి , సర్పంచ్ హారిక, ఒంటేరు రమణ, జోగి వెంకటనారాయణ, వెన్న కాశిరెడ్డి, యక్కంటి.లింగారెడ్డి అల్లు భూపాల్ రెడ్డి ,లాలూ నాయక్, జంకే సుబ్బారెడ్డి, దూదేకుల కాసిం పీరా, పరుచూరి సీతారామయ్య, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తర్లుపాడులో....

**విశాలాంధ్ర-తర్లుపాడు :** సీఎం జగన్మోహన్‌రెడ్డి రాష్ట్ర ప్రజల అభ్యున్నతి కోసం, వారి జీవితాల్లో వెలుగు నింపాలని, పరిపాలన విధానంలో విప్లవాత్మకమైన మార్పులు తేవాలనే ఉద్దేశ్యంతో ప్రజాసంకల్ప పాదయాత్రను ప్రారంభించి నేటికీ ఐదు సంవత్సరాలు పూర్తయింది. ఈ సందర్భంగా మార్కాపురం ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డి పిలుపుమేరకు ఎంపీపీ సూరెడ్డి భూలక్ష్మి సుబ్బారెడ్డిలు, వైఎస్‌ఆర్సిపి మండల కన్వీనర్ మురారి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ వద్ద రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. సూరెడ్డి రామసుబ్బారెడ్డి, సర్పంచ్ పల్లెపోగు వరాలు, పోతలపాడు సర్పంచ్ గాయం శ్రీనివాసరెడ్డి, తర్లుపాడు ఉప సర్పంచ్ వెన్నా పెద్ద సత్యనారాయణరెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యుడు ఎస్కే అక్బర్ అలీ, ఎంపీటీసీ వి అంకమ్మ,ఎక్కంటి రామిరెడ్డి, డి కాశయ్య, గాయం కృష్ణారెడ్డి, పల్లెపోగు ఎబినేజర్, గుంటు రవితేజ పాల్గొన్నారు.

## చీరాలలో...

**విశాలాంధ్ర-చీరాల :** జగన్ మోహన్‌రెడ్డి ప్రజా సంకల్పయాత్ర ప్రారంభించి ఐదు ఏళ్ళు పూర్తయిన సందర్భగా గడియారస్థంభం సెంటర్లో నాయకులు, కార్యకర్తలు రాజశేఖరరెడ్డి, విగ్రహనికి పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి నివాళులు అర్పించి కేక్ కట్ చేశారు. నాయకులు మాట్లాడుతూ, నవరత్నాల ద్వారా ప్రతి ఇంటికి సంక్షేమాన్ని తీసుకెళ్లిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి దక్కుతుందని అన్నారు. మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, వైస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి అమృతపాణి పాల్గొన్నారు.

## బైక్ దొంగ దొరికాడు

**విశాలాంధ్ర-రాచర్ల :** పొలం వద్ద రోడ్డుపై పార్క్ చేసిన ద్విచక్ర వాహనాన్ని అపహరించిన నంద్యాల జిల్లాకు చెందిన దొంగను గంటన్నరలోపు గిద్దలూరు పోలీసులు వల పన్ని పట్టుకున్నారు. ఈ ఘటన రాచర్ల మండలంలోని చోళ్ళవీడు గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది. చోళ్లవీడు గ్రామానికి చెందిన ముత్యాల నారాయణ తమ పొలంలో రసాయన ఎరువులు చల్లుతూ తన ద్విచక్ర వాహనాన్ని రోడ్డుపై పార్క్ చేసి ఉంచాడు. మధ్యాహ్నం సమయంలో గుర్తు తెలియని యువకుడు బైక్‌ను రాచర్ల వైపు అపహరించుకుపోతుండగా గమనించిన నారాయణ పోలీసులకు సమాచారం చేరవేశాడు. అప్రమత్తమైన పోలీసులు గిద్దలూరు వైఎస్సార్ విగ్రహం వద్ద వల పన్ని ద్విచక్ర వాహన దొంగను పట్టుకున్నారు. బైక్ దొంగ నంద్యాల జిల్లాకు చెందిన వాడిగా గుర్తించారు. కానిస్టేబుల్ రమణను ఎస్సై వి మహేష్ అభినందించారు.

## ప్రసాదరావుకు సత్కారం

**విశాలాంధ్ర-సంతనూతలపాడు :** ఆర్యవైశ్య సంఘం సభ్యత్వ నమోదుకు విశేష కృషి చేసినవేమూరి నాగేంద్ర ప్రసాదరావును ఆదివారం ఒంగోలు ఫ్యాన్సీ గూడ్స్ మర్చంట్ అసోసియేషన్ హాల్లో జరిగిన సంఘం సమావేశం సందర్భంగా ఘనంగా సత్కరించారు. చలువాది బదరి నారాయణ ఉపాస్ హాస్పిటల్ ఎండి చవల ప్రకాష్, పబ్బిశెట్టి శ్రీనివాసరావు, ఎస్‌వివి మల్లికార్జునరావు, ఏవిఓపిఏ పువ్వాడ శ్రీమన్నారాయణ, కోశాధికారి కృష్ణ, కిషోర్ తదితరులు ఉన్నారు.

### 11న మున్సిపల్ కార్యాలయ ముట్టడిని
# జయప్రదం చేయండి: సీపీఐ

**విశాలాంధ్ర-ఒంగోలు:** నగరంలో మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 11న సీపీఐ ఒంగోలు నగర సమితి ఆధ్వర్యంలో నిర్వహించే మున్సిపల్ కార్యాలయం ముట్టడిని జయప్రదం చేయాలని ఆ పార్టీ నగర కార్యదర్శి పి వి ఆర్ చౌదరి పిలుపునిచ్చారు. స్థానిక మల్లయ్య లింగం భవనంలో సిపిఐ ఒంగోలు నగర సమితి సమావేశం ఆదివారం నిర్వహించారు. కొత్తకోట వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన సభలో పీవీఆర్ చౌదరి మాట్లాడుతూ, ఒంగోలు మున్సిపాలిటీ నుండి కార్పొరేషన్‌గా రూపాంతం చెంది పది సంవత్సరాలు దాటుతున్న మౌలిక సదుపాయాలు కల్పనలో మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న తీరుగా ఉందన్నారు. విలీన గ్రామాలకు నేటికీ సరైన రోడ్డు మార్గాలు లేవన్నారు. డ్రైనేజీ సిస్టం గాని ,రోడ్డు మధ్య డివైడర్లు ఏర్పాటు గాని, విద్యుదీకరణ గాని ,తాగునీటి సౌకర్యం గాని సక్రమంగా లేక ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారన్నారు. శివారు కాలనీలు చిన్నపాటి వర్షాలకే తటాకాలను తలపిస్తున్నా యన్నారు. అధికారులకు ,పాలక వర్గానికి పన్నులు వేయటం పై ఉన్న శ్రద్ధ కనీస మౌలిక సదుపాయాలు కల్పనలో లేదన్నారు.

పేర్నమిట్ట వద్ద గల బంగారయ్య వాగు అన్యాక్రాంతం అయినా పట్టించుకున్న లేదన్నారు. నల్ల వాగు పరిసర ప్రాంతాలలో భూములు అన్యాక్రాంతమై పారుదలలేక నీరు ఎక్కడికక్కడ నిలిచిపోతున్నా సమస్య పరిష్కారం చూపే అధికారులు లేరన్నారు. వెంగంపాలెం లో దళితులకు శ్మశానం లేకపోవడంతో రోడ్డు పక్కనే శవాలను పూడుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒంగోలుకు మండల కార్యాలయం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. మురుగునీరు పారుదల కు ప్రధాన వనరైన పోతురాజు కాలువ ఆధునీకరణ పనులు వెంటనే ప్రారంభించాలని కోరారు. అంజయ్య రోడ్డు నుండి సుజాతనగర్ కు అండర్ పాస్ నిర్మించాలని డిమాండ్ చేశారు. పార్కులకు పూర్వ వైభవం తేవాలని కోరారు.

సీపీఐ నాయకులు ఉప్పుటూరి ప్రకాష్ రావు,ఎస్ డి సర్దార్, ఇస్తర్ల నరసింహ, కైలా అజయ్,జి పిచ్చయ్య, కారుమూడి నాగేశ్వర రావు, కల్లూరి లక్ష్మయ్య, పి సిద్దయ్య, పి నరసింహారావు, ఎస్ రవిచంద్ర, చినిగే సుబ్బారావు, పరుచూరి నాగేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్‌లపై చర్యలకు లోకాయుక్త ఆదేశాలు

**విశాలాంధ్ర-పొన్నలూరు :** పొన్నలూరు మండల తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దారులుగా పనిచేసిన గేరా కళ్యాణ్, కేవిఎల్ ప్రసాద్‌లపై చర్యలు తీసుకోవాలని లోకాయుక్త ఆదేశించినట్లు సామాజిక కార్యకర్త షేక్ హుస్సేన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. 2015లో చెరుకూరు రెవిన్యూ గ్రామ పరిధిలోని సర్వే నెంబర్ 575 లోని విస్తీర్ణం య. 7-90 సెంట్లు, పశువుల మేత భూమి, సర్వేనెంబర్ 719లోని విస్తీర్ణం య 3-02 సెంట్లు పశువుల మేత భూమిని డబ్బు, రాజకీయ పలుకుబడి కలిగిన ప్రైవేట్ వ్యక్తులకు వెబ్ ల్యాండ్ ఆన్ లైన్ నందు నమోదు చేసి పట్టాదార్ పాస్ బుక్కులు మంజూరు చేశారని తెలిపారు. ప్రభుత్వ , పజల ఆస్తులకు నష్టం కలిగించి చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడిన అధికారులపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని ఆంధ్ర ప్రదేశ్ లోకాయుక్తలో ఫిర్యాదు చేశానన్నారు. స్పందించిన లోకాయుక్త జడ్జి విచారణ చేపట్టి అక్రమాలకు పాల్పడిన తహసీల్దార్ గేరా కళ్యాణ్, కేవిఎల్ ప్రసాద్‌లపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని ప్రకాశం జిల్లా కలెక్టర్‌కు ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. అదేవిధంగా ప్రైవేటు వ్యక్తులకు మంజూరు చేసిన పట్టాదారు పాస్ బుక్కులు రద్దుచేసి ప్రభుత్వ భూమిని గవర్నమెంట్ స్వాధీనం చేసుకొనవలసినదిగా ఆదేశాలు జారీ చేసినట్లు వివరించారు.

## 'ధిక్కారం' పుస్తకావిష్కరణ



**విశాలాంధ్ర-మార్కాపురం :** స్థానిక ప్రెస్ క్లబ్‌లో ఆదివారం కవయిత్రి తహసీన్ హుమైర్వీ తన భావాజాలాన్ని కవిత్వ రూపంలో జాలువారిన పదాల సంకలన ధిక్కారం పుస్తకాన్ని ఎమ్మెల్యే కెపి నాగార్జునరెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కవయిత్రి పుస్తకంలో వెలుబుచ్చిన భావాజాలాన్ని ఎక్కడ రాజీలేని పదాలను వాడుతూ చాలా గొప్పగా రాశారని అభినందించారు. డిప్యూటీ డీఎం హెచ్ ఓ డాక్టర్ కె. రాహుల్ మాట్లాడుతూ కవయిత్రి తహీసను అన్ని రంగాలను అన్వయిస్తూ తన మనస్సులోని విషయాలను ఉన్నది ఉన్నట్లుగా తెలపడం గొప్ప విషయం అన్నారు. ముస్లిం రచయితల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కరీముల్లా మాట్లాడుతూ నేడు ముస్లింలపై అనేక విధాలుగా మతమౌఢ్యులు, మత సామరాస్యాన్ని దెబ్బతీసే కుట్రలను భారతీయులు ఎదుర్కోవాలన్నారు. వైస్ చైర్మన్ షేక్ ఇస్మాయిల్, షేక్ ముహమ్మద్ షకీల్ మాట్లాడారు. కొండ్రెడ్డి వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ పురుషులతో సమానంగా మహిళలు అన్ని రంగాల్లో ముందున్నారని కవయిత్రి నిరూపించారన్నారు. కవి అన్నపురెడ్డి వీరారెడ్డి మాట్లాడుతూ నేటి దేశ పరిస్థితులకు నిలువుటద్దం 'ధిక్కారం' అని కొనియాడారు. కవి కెవి రమణారెడ్డి మాట్లాడుతూ, స్థానిక, రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ సమస్యలను చూపుతూ పుస్తకం ప్రచురించడం గర్వకారణం అన్నారు. దళిత సంఘం రాష్ట్ర కార్యదర్శి చింతకుంట బాబు మాట్లాడుతూ అణచివేతకు గురౌతున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలలో ఇలాంటి కవులు, కవయిత్రి రావలసిన అవసరం ఎంతైన ఉందని అన్నారు. పి రసూల్ ఖాన్, పి గౌస్ ఖాన్, ఎస్ ఏ ఖదీర్,షేక్ అబ్దుల్ రజాక్, రసూల్, షేక్ ఖాశిం, రహీం, అన్ను పాల్గొన్నారు. సభకు పఠాన్ రసూల్ ఖాన్ అధ్యక్షత వహించారు.

## మంత్రికి నేతల పరామర్శ

**విశాలాంధ్ర-త్రిపురాంతకం:** శస్త్ర చికిత్స చేయించుకొని విశ్రాంతిలో ఉన్న గ్రామీనా పట్టణాభివృద్ధి శాఖ మంత్రి అదిమూలపు సురేష్‌ను అధికారపక్ష నాయకులు ఆదివారం పరామర్శించారు. గత కొన్నిరోజులుగా మంత్రి మోకాలి నొప్పితో బాధపడుతున్నారు. అయితే ఆయన హైదరాబాదులోని ఓ ప్రవేటు వైద్యశాలలో చికిత్స చేయించుకొని తన స్వగృహంలో విశ్రాంతి పొందుతున్నారు. త్రిపురాంతకం ఎపిడిఓ మరియదాస్, రాజుపాలెం సర్పంచ్ ప్రసాద్, గొల్లపల్లి సర్పంచు ఓబులరెడ్డి తిరుమలయ్య పరామర్శించారు. జనార్ధన్, కోటపాటి సురేష్ ,మిన్నకంటి రవి, తెలుగు యువత పర్చూరు నియోజకవర్గ అధ్యక్షుడు ఫారుక్, శానంపూడి చైతన్య, శానంపూడి చిరంజీవి, కారుమంచి కృష?, ప్రసాద్, అనిల్, నోవా అగ్రిటెక్ వైస్ ప్రెసిడెంట్ పుల్లెల అజయ్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి తాగునీరు లక్ష్యం

**విశాలాంధ్ర-పామూరు :** ప్రతి ఇంటికి తాగు నీరు అందించాలన్నదే సీఎం జగన్ లక్ష్యమని వైసిపి మండల అధ్యక్షులు గంగసాని హుస్సేన్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని విరువూరు రోడ్డు ట్యాంక్ వీధిలో ఇంటింటికి కొళాయి పైపులైన్ పనులను పట్టణ ఉప సర్పంచ్ యాదాల వెంకట సాయి కిరణ్‌తో కలిసి గంగసాని హుస్సేన్‌రెడ్డి ఆదివారం ప్రారంభించారు. 2019 ఎన్నికలకు ముందు పట్టణములో నీటి సమస్య తీవ్రంగా ఉండేదనీ, వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నీటి సమస్యను అధిగ మించమన్నారు. రాబోయే రోజుల్లో ఇంటింటికి కుళాయిల ద్వారా నీరు అందిస్తామన్నారు. వైస్ ఎంపీపీ షేక్ రషీద్, పంచాయతీ వార్డు సభ్యులు షేక్ జిలాని, యం. ఎయిటీ రసూల్, బారాషరీఫ్, రజాక్, థమ్సప్ హాజీ పాల్గొన్నారు.

## గుంటిగంగలో భక్తుల సందడి

**విశాలాంధ్ర-తాళ్లూరు :** ప్రఖ్యాత పుణ్యక్షేత్రమైన తూర్పు గంగవరం పంచాయతీ పరిధిలో గల గుంటి గంగక్షేత్రంలో ఆదివారం భక్తుల సందడి నెలకొంది. ఆలయ పూజారిణి పి విజయలక్ష్మి గుంటి గంగ మూల విరాట్‌ను పట్టు వస్త్రాలతో, పూలమాలలతో, వెండి, బంగారు ఆభరణాలతో అందంగా అలంకరించి ప్రత్యేక పూజ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. భక్తులు నైవేద్యాలతో మొక్కులు తీర్చుకున్నారు. కటకంశెట్టి శ్రీనివాసరావు పర్యవేక్షణ చేపట్టారు.రూ. 12,581 ఆదాయం లభించినట్లు దేవాదాయ శాఖ జేపీ పి నాగేశ్వరరావు తెలిపారు.

## స్కీమ్ వర్కర్లకు వేతనాలు పెంచాలి

**విశాలాంధ్ర-వెలిగండ్ల :** స్కీమ్ వర్కర్లకు రూ.26000 వేతనాలు ఇవ్వాలని సిఐటియు జిల్లా నాయకులు పి.వి శేషయ్య అన్నారు. మండలంలో సిఐటియు రెండవ మహాసభ గోపవరపు రమాదేవి అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అంగన్వాడి, ఆశ, మధ్యాహ్న భోజనం, వెలుగు యానిమేటర్లు, స్కూల్ ఆయాలు, ఫీల్డ్ అసిస్టెంట్ , గ్రామ సేవకులు గ్రీన్ అంబాసిడర్ ఉద్యోగులకు ప్రభుత్వం పిఎఫ్ ఈఎస్ఐ ప్రమాద బీమా వంటి చట్టబద్ధ సౌకర్యాలను కల్పించాలని కోరారు. సిఐటియు మండల నాయకులు రాయల మాలకొండయ్య, గొర్రెల మేకల పెంపక జిల్లా నాయకులు కండే బాలకృష్ణ, స్కీం వర్కర్లు రాణి సోము రాధా, ఫాతిమా, బేబీ, బాల కోటమ్మ, మల్లేశ్వరి నాగరాణి బొప్పరాజు, నాగమ్మ, తిరుపాలమ్మ, కేతనబోయిన కళావతి, విశ్రాంతమ్మ, బాల అంకమ్మ, కాకర్ల ధనలక్ష్మి, కాకర్ల నాగేశ్వరి, భోగం చెన్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్తేర్ రాణికి శుభాకాంక్షలు

**విశాలాంధ్ర-వెలిగండ్ల :** ఆంధ్రప్రదేశ్ కనిగిరి తాలూకా నాన్ గెజిటెడ్ ఆఫీసర్ అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీగా ఎన్నికైన తాతపూడి ఎస్తేర్ రాణికి వెలిగండ్ల సర్పంచ్ తాతపూడి సురేష్ బాబు శుభాకాంక్షలు తెలిపారు. కనిగిరిలో ఆదివారం జరిగిన నాన్ గెజిటెడ్ తాలూకా కమిటీలో అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీగా ఎన్నుకున్నారు. సర్పంచ్ మాట్లాడుతూ రాబోవు రోజుల్లో మంచి మంచి పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు.

## ఖో-ఖో కోర్టుల ఏర్పాట్లు పరిశీలన

**విశాలాంధ్ర-ముండ్ల మూరు :** మండలం లోని ఈదర గ్రామంలో రాష్ట్రస్థాయి ఖో-ఖో పోటీలు జరగనున్న నేపథ్యంలో కోర్టుల ఏర్పాట్లను సంఘం రాష్ట్ర కార్యదర్శి మేకల సీతారామరెడ్డి ఆదివారం పరిశీలించారు. 55వ రాష్ట్రస్థాయి కోకో పోటీలకు ఏర్పాట్ల బాధ్యతలు చూస్తున్న సంఘం జిల్లా కార్యదర్శి భవనం కాశీ విశ్వనాథరెడ్డి, జిల్లా ట్రెజరర్ కే హనుమంతరావులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. సుమారు లక్ష రూపాయలతో పురుషుల, స్త్రీల కోకో కోర్టులను ఏర్పాటుచేసి క్రీడాకారులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ శిక్షణలో 60 మంది క్రీడాకారులు ఎంపిక చేసి వారిలో 30 మందిని అత్యంత ప్రతిభ కనబరిచిన వారిని ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. ఈ నెల 11, 12 . 13వ తేదీల్లో జరిగే రాష్ట్రస్థాయి ఖో ఖో పోటీలను విజయవంతం చేయడంలో అందరూ సహకరించాలని కోరారు. వివిఎస్ ప్రసాద్, పిఈటీ వసంత రఘుబాబు, సోమశేఖర్‌రెడ్డి, ఎర్రబోలు శ్రీనివాసరెడ్డి, వాడపల్లి శ్రీనివాసరావు, కే రామారావు, కే లక్ష్మణరావు, కే పేరిరెడ్డి, వై రవీందర్‌రెడ్డి, పోతిరెడ్డి కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంకల్పయాత్ర సంబరాలు



**విశాలాంధ్ర-పెద్ద దోర్నాల :** వైస్సార్సీపీ అధినేత, ఏపీ సీఎం వైయస్ జగన్ మోహన్‌రెడ్డి నిర్వహించిన ప్రజా సంకల్ప పాదయాత్ర నేటికి ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ కేక్ కట్ చేసి సంబరాలు జరిపారు. హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో యర్రగొండపాలెం నియోజకవర్గ (దోర్నాల) నాయకులతో కలిసి ఆయన కేక్ కట్ చేసి నాయకులకు తినిపించారు. మంత్రి మాట్లాడుతూ పాదయాత్రలు చేయాలన్న.. ప్రజలతో నేరుగా మమేకం అవ్వాలన్న, ప్రజల కష్టాలను, బాధలను సమాజంలో ఉన్నటువంటి అన్ని వర్గాల ప్రజల సమస్యలను తెలుసుకునే ప్రయత్నం ఎవరన్నా చేసారంటే అది వైస్సార్ కుటుంబమేనన్నారు. జగనన్న అడుగుల్లో అడుగు వేస్తూ ఆయనకు అండగా నిలిచి ఆయన కలలు గన్న ఆశయ సాధనకు మనం కూడా చేయి చేయి కలిపి నడుం బిగిద్దామని వైస్సార్సీపీ శ్రేణులుగా మనమందరం గర్వపడి తలెత్తుకొని తిరుగుదామన్నారు. గుమ్మ పద్మజ యల్లేష్, ఒంటేరు నాగేశ్వరరావు, వెంకటేశ్వర్ రెడ్డి, చంద్రకాంత్ నాయక్ పాల్గొన్నారు.

## చరిత్రలో యాత్ర చిరస్థాయిగా...

**విశాలాంధ్ర-అద్దంకి;** జగన్ ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన ప్రజాసంకల్ప యాత్ర దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తుందని పట్టణ వైసీపీ అధ్యక్షులు కాకాని రాధాకృష్ణమూర్తి అన్నారు. జగన్ చేపట్టిన ప్రజాసంకల్ప యాత్ర ప్రారంభించి 5సంవత్సరాలు పూర్తి అయిన సందర్భముగా పట్టణ వైసీపీ ఆధ్వర్యంలో ఆదివారం వైసీపీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాకాని రాధాకృష్ణమూర్తి నేతృత్వంలో బధిరుల ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు,ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్లు,పండ్లు పంపిణీ చేశారు. నగర పంచాయతీ చైర్‌పర్సన్ ఎల్.ఎస్తేరమ్మ, వైస్ చైర్మన్ దేసు పద్మేష్, సందిరెడ్డి రమేష్,గుంజి కోటేశ్వరరావు,పూనూరి నరేంద్ర,నర్రావుల కొండలు పాల్గొన్నారు.

### భవన నిర్మాణ కార్మికుల మహాసభలను
## విజయవంతం చేయండి

**విశాలాంధ్ర-యర్రగొండపాలెం :** ఈ నెల 26, 27, 28 తేదీలలో రాజమండ్రిలో జరిగే భవనిర్మాణ కార్మిక సంఘం జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఎస్ వెంకట సుబ్బయ్య పిలుపునిచ్చారు. స్థానిక సీపీఐ కార్యాలయంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సంఘం నియోజకవర్గస్థాయి సమావేశం జరిగింది. జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి మల్లికార్జున అధ్యక్షతన జరిగిన సభలో వెంకట సుబ్బయ్య మాట్లాడుతూ, కార్మిక సంఘాన్ని బలోపేతం చేయాలన్నారు. ప్రతి ఒక్కరూ 26న జరిగే కార్మిక ప్రదర్శనను విజయవంతం చేయాలని కోరారు. సంఘం రాష్ట్ర అధ్యక్షులు పుప్పాల సత్యనారాయణ మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న 32 వేల క్లైములకు నిధులు మంజూరు చేయాలని, జీవో నెంబర్ 17 ద్వారా దారి మళ్లించిన నిధులను ప్రభుత్వం సంక్షేమ బోర్డులో జమ చేయాలని డిమాండ్ చేశారు. సంఘం జిల్లా అధ్యక్షులు కల్లూరు ఆంజనేయులు, సీపీఐ సీనియర్ నాయకులు టిసిహెచ్ చెన్నయ్య, నియోజకవర్గ కార్యదర్శి దేవండ్ల శ్రీనివాస్, మండల కార్యదర్శి గురవయ్య, షేక్ పీరా సాహెబ్, ఆవుల యోగయ్య, అన్వర్ భాష, ఎం చెన్నకేశవులు, బచ్చా, దూదేకుల నరసింహులు, ఏడుకొండలు, పుల్లారెడ్డి పాల్గొన్నారు.

### డీఈఓ కార్యాలయ సిబ్బందిపై
## చర్యలు తీసుకోవాలి: ఏపీ టీచర్స్ గిల్డ్

**విశాలాంధ్ర-ఒంగోలు:** సక్రమంగా పనిచేయకుండా ఉపాధ్యాయులను ఇబ్బందులకు గురిచేస్తున్న డీఈఓ కార్యాలయ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ టీచర్స్ గిల్డ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కె వెంకట్రావు, సిహెచ్ ప్రభాకరరెడ్డి డిమాండ్ చేశారు. స్థానిక సంఘ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ జిల్లాలో 115 ఎయిడెడ్ పాఠశాలల్లో ఉపాధ్యాయ సిబ్బంది పలు ఇబ్బందులకు గురౌతున్నారని అన్నారు. సుమారు 30 సంవత్సరాలు ఇంక్రిమెంట్లు కొరకు తమ సర్వీస్ రిజిస్టర్ లను జిల్లా విద్యాశాఖ కార్యాలయమునకు పంపి రెండు నెలలు పూర్తయిన నేటికీ వాటిని పూర్తి చేయకపోగా పాఠశాలలకు ఫోన్ చేసి ప్రమోషన్ మీకు ఎందుకు ఇవ్వలేదు.... పాఠశాలలో విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉన్నది మీరు వేరే పాఠశాలలకు వెళ్లి పని చేస్తేనే మీ ఎస్ ఆర్ లను పూర్తి చేస్తామని సిబ్బంది ఇబ్బందులకు గురి చేస్తూ నుంచి కార్యాలయాల చుట్టూ తిప్పుతున్నారన్నారు.

## వికేంద్రీకరణతోనే బీసీల అభివృద్ధి

**విశాలాంధ్ర-మర్రిపూడి:** భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 70 సంవత్సరాలు గడుస్తున్నా వెనుకబడిన కులాల అభివృద్ధి ఏమీ లేదని బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బత్తుల మల్లికార్జున అన్నారు. నియోజక వర్గం పర్యటనలో భాగంగా ఆదివారం మర్రిపూడి మండలంలో ఆయన ప్రసంగిస్తూ బిసిలు అంటే బ్యాక్ వర్డ్ క్లాస్ కాదు అన్నారు. ప్రతి ఐదు సంవత్సరాలకు ఎన్నికలు దేశంలోనూ, రాష్ట్రంలోనూ వస్తాయి కాని, అధికారంలోకి వచ్చిన ఏ అధికార పార్టీ నాయకులుగాని, ప్రజాప్రతినిధులు గాని బిసిలకు ఇచ్చిన హామీలను మరిచిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వికేంద్రీకరణ పాలనతోనే బిసిలు అభివృద్ధి చెందుతారన్నారు. 56 బిసి కులాల కార్పోరేషన్‌లకు నిధులు కేటాయించాలన్నారు.

## క్రమం తప్పకుండా వాక్సిన్ వేయాలి

**విశాలాంధ్ర-మర్రిపూడి:** గర్భిణీలు, చిన్నారులు, బాలింతలకు క్రమం తప్పకుండా వాక్సిన్ వేయాలని డిఐఓ పద్మావతి అన్నారు. మర్రిపూడ దళితవాడలో ఆదివారం జరిగిన వాక్సియేషన్ కార్యక్రమాన్ని ఆమె తనిఖీ చేశారు. ఆమె మాట్లాడుతూ , గర్భందాల్చిన నాటి నుండి ప్రసవం అయ్యేవరకు విధిగా వాక్సిన్ వేయాలన్నారు. సూపర్‌వైజర్ రమాదేవి, ఎఎన్‌ఎం రాణీ, బాలింతలు, గర్భిణీలు పాల్గొన్నారు.

## ప్రజాసేవే ఏలూరి ట్రస్టు లక్ష్యం
### వైద్య శిబిరానికి విశేష స్పందన

**విశాలాంధ్ర-మార్టూరు:** ప్రజా సేవే లక్ష్యంగా గత 15 ఏళ్లుగా ఏలూరి నాగేశ్వరరావు చారిటబుల్ ట్రస్ట్ విశేష సేవలందిస్తుందని తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ ఉపాధ్యక్షులు తొండెపు ఆదినారాయణ అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్‌లో ఏలూరి ట్రస్ట్ ఆధ్వర్యంలో శంకర్ కంటి ఆసుపత్రి, జిల్లా అంధత్వ నివారణ సంస్థ సౌజన్యంతో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహించారు. తొండెపు మాట్లాడుతూ ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు రాజకీయాలకతీతంగా ప్రజలకు సేవ చేయాలనే తలంపుతో నిర్విరామంగా వైద్య సేవలు అందిస్తున్నారని పేర్కొన్నారు. ఉచిత మెగా కంటి వైద్య శిబిరానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. బీపీ, షుగర్, రక్త పరీక్షలు నిర్వహించారు. వైద్యులు సోనాలి రియా అగర్వాల్ కంటి పరీక్షలు చేశారు. మొత్తం557 మంది హాజరు కాగా 350 మందికి కంటి ఆపరేషన్ కు రిఫర్ చేశారు. తాటి నాగేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ మైనార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి అబ్దుల్ రజాక్, సీనియర్ నాయకులు కామేపల్లి హరిబాబు, పోపూరి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## జగన్ పాలనలో ప్రతి కుటుంబానికి లబ్ధి

**విశాలాంధ్ర-సంతనూతలపాడు :** ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పాలనలో ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరిందని జడ్పీ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ అన్నారు. స్థానిక ఏఎంసీ కార్యాలయ ఆవరణలో ఆదివారం జరిగిన వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ అభినందన సభలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. వైసీపీ మండల కన్వీనర్ దుంపా చెంచిరెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మాజీ మంత్రి , ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, అందర్నీ కలుపుకొని పోవాలని ఏఎంసీ నూతన చైర్మన్ బంగారు బాబుకు సూచించారు. స్థానిక ఎమ్మెల్యే టీజెఆర్ సుధాకర్‌బాబు మాట్లాడుతూ ఇది రైతుల పక్షపాతి ప్రభుత్వమని పేర్కొన్నారు . పొగాకు, శనగ , మిర్చి పంటలకు గిట్టుబాటు ధర కల్పించామన్నారు. ఏఎంసీ చైర్మన్ మారెళ్ల బంగారు బాబు మాట్లాడుతూ తాను 1975 నుండి రైతు ఉద్యమాలలో పని చేసినట్లు తెలిపారు .నిజాయితీగా, బాధ్యతగా పని చేస్తానని తెలిపారు. అనంతరం ఏఎంసి నూతన కమిటీ చైర్మన్ , సభ్యులను ఎంఎల్‌ఏ టీజేఆర్ సత్కరించారు. మాజీ ఎంఎల్‌ఏ బూచెపల్లి శివప్రసాదరెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ ఐ పిచ్చిరెడ్డి శాలివాహన కార్పొరేషన్ డైరెక్టరు చెన్నకేశవులు, బి కృష్ణయ్య, పరంధామిరెడ్డి, అయ్యన్న, పలువురు ఎంపీపీలు జడ్పీటీసీలు మండల కన్వీనర్లు నాయకులు పాల్గొన్నారు.

## ఈ ఏడాదీ రుద్ర పూజలు



**విశాలాంధ్ర-రాచర్ల :** ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో కార్తీక మాసం సందర్భంగా గతంలో మాదిరిగా ఈ సంవత్సరం కూడా ఆర్ట్ ఆఫ్ లివింగ్ సభ్యులు ప్రజల ఆర్థిక సహాయ సహకారాలతోటి రుద్ర పూజలు ఏర్పాటు చేస్తున్నామని ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బియస్ నారాయణ రెడ్డి అన్నారు. విలేకర్లతో ఆదివారం ఆయన మాట్లాడుతూ, గిద్దలూరు తాలూకాలో ఏ గ్రామంలో అయినా కూడా రుద్ర పూజలు ఏర్పాటు చేసుకోవచ్చన్నారు. వేద పండితులు స్వామీజీలచే రుద్ర పూజలు నిర్వహిస్తామన్నారు. శివుడిని ఆరాధించడం వలన గ్రామాలు ప్రశాంతంగా ఉంటాయని నమ్మకంతోటి ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు.

## నేడు తాళ్లూరులో గడపగడపకు మన ప్రభుత్వం

**విశాలాంధ్ర-కనిగిరి :** మండలం తాళ్లూరులో గ్రామంలో సోమవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరుగుతుందని వైఎస్‌ఆర్సిపి నాయకులు ప్రముఖ రియాల్టర్ మూలే మాలకొండారెడ్డి ఆదివారం తెలిపారు. ఎమ్మెల్యే బుర్ర మధు సూదన్ యాదవ్ ముఖ్యఅతిథిగా పాల్గొని గ్రామంలో నూతనంగా నిర్మించిన సచివాలయం, రైతు భరోసా కేంద్రాలతో పాటు ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభిస్తారు అన్నారు. నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

# గుడి రాజకీయాలు మానండి

**భక్తులకు ఇబ్బంది కలిగించొద్దు**
**కమీషన్లు బొక్కిన మీకు ఇప్పుడు సంగమేశ్వరం గుర్తొచ్చిందా?**
**ముందు మరుగుదొడ్ల అవినీతిని తేల్చండి**
**ఎమ్మెల్యేపై వరికూటి మండిపాటు**

**విశాలాంధ్ర- శింగరాయకొండ:** కొండెపి శాసనసభ్యులు బాలవీరాంజనేయస్వామి, ఆపార్టీ నాయకులు దామచర్ల సత్యలపై వైసీపీ కొండెపి నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు పెద్ద ఎత్తున విమర్శలు చేశారు. స్థానిక వైసిపి కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వరికూటి మాట్లాడుతూ, సంగమేశ్వరం ప్రాజెక్టు పరిశీలన పేరుతో గుడి రాజకీయాలకు వీరిరువురూ తెరదీశారంటూ ఎద్దేవా చేశారు. తమ ప్రభుత్వ పాలనలో ప్రాజెక్టును పట్టించుకోకుండా ఇపుడు వనభోజనాల కోసం, భక్తులకు ఇబ్బంది కలగచేస్తూ ప్రాజెక్టు సందర్శన అని పేరు పెట్టారన్నారు. వారు వనభోజనాలు నిర్వహించే రోజే తాను వైసిపి గణంతో ప్రాజెక్టు వద్దకు వస్తానని, ప్రాజెక్టు గురించి కానీ, టిడిపి నాయకులు మింగేసిన మరుగుదొడ్ల గురించి కానీ చర్చకు సిద్ధమా అంటూ సవాల్ విసిరారు. కమీషన్లకోసం సంగమేశ్వరం ప్రాజెక్టు పనులు ముందుకు పోకుండా చేసిన ఈనేతలు ఇపుడు అభివృద్ధి అంటూ గొప్పగా మాట్లాడుతున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఈనెల 14వతేదీన పవిత్రమైన కార్తీక సోమవారం రోజు, గుడి రాజకీయాలకు తెలుగుదేశం నేతలు తెరదీశారంటూ విమర్శించారు. పొన్నలూరు నుండి సంగమేశ్వరం వరకు పాదయాత్ర నిర్వహించి అనంతరం సంగమేశ్వరం ప్రాజెక్టును సందర్శించి అనంతరం సంగమేశ్వరం దేవస్థానం వద్ద వనభోజనాలు ఏర్పాటు చేయడాన్ని ఆయన విమర్శించారు. కార్తీక పౌర్ణమి రోజున పెద్ద ఎత్తున భక్తులు అక్కడకు వస్తారని, ప్రశాంతమైన వాతావరణంలో వనభోజనాలు చేయడం హిందువుల ఆచారమని, కేవలం హిందువులే కాకుండా అనేక మతాల వారు అక్కడకు వస్తారని, మహిళలు పెద్దసంఖ్యలో వస్తారని, వారిలో రాజకీయ కల్లోలాన్ని సృష్టించాలని, వైసిపికి వ్యతిరేకంగా ప్రచారం చేయాలన్న ఏకైక లక్ష్యంతోనే ఈకార్యక్రమం ఏర్పాటు చేశారని ఆయన అన్నారు. ఈకార్యక్రమం రద్దు చేసుకోవాలని ఆయన సూచించారు. మొండిగా ఈకార్యక్రమం చేయాలనుకుంటే తాను కూడా ఆరోజే అక్కడకు వైసిపి ఆధ్వర్యంలో కార్తీక భోజనాలు నిర్వహిస్తామని వరికూటి హెచ్చరించారు. జాళ్ళపాలెం వద్ద ఉండే పెదకళ్ళగుంట గ్రామం నుండి సంగమేశ్వరం వరకు తాముకూడా పాదయాత్ర నిర్వహించి సంగమేశ్వరం ప్రాజెక్టుపై చర్చిండానికి తాము వస్తామని, టిడిపి నేతలు సిద్ధమా అని ప్రశ్నించిరు. ప్రశాంతంగా భక్తులను కార్తీకసోమవారం నిర్వహించుకోనివ్వకుండా ఇటువంటి నీతిమాలిన రాజకీయాలు చేస్తారా అంటూ విమర్శించారు.

టిడిపి ప్రభుత్వంలో ఎమ్మెల్యే బాలవీరాంజనేయస్వామి, టిడిపి నాయకులు అబద్దాల సత్య కలిసి పేదల మరుగుదొడ్లకు కేటాయించిన నిధులను ఏవిధంగా బొక్కేశారో కూడా చర్చిద్దామన్నారు. మరుగుదొడ్ల పేరుతో ఎస్సీలను అన్యాయం చేసి వీరు పెద్దమొత్తాలే కూడబెట్టారని ఆయన ఆరోపించారు. అబద్ధాల దామచర్ల సత్య అభివృద్ధి గురించి చర్చిద్దామంటున్నారని, నిజంగా ఆ అసత్యకు దమ్ముంటే చర్చకు సిద్ధం కావాలని సవాల్ విసిరారు. మరుగుదొడ్లలో 25 కోట్లు అవినీతి జరిగిందని తాను ఆరోపించినా ఏమాత్రం ఖండించని వీరిరువురూ సంగమేశ్వరం అభివృద్ధి గురించి చర్చిస్తామంటూ చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. కేవలం తమ కమీషన్ల కోసం ప్రాజెక్టు ప్లాన్‌ను అప్రూవల్ కానివ్వకుండా చేసి, కాంట్రాక్టర్ పారిపోయేలా చేసిన ఈ టీడీపీ నాయకులకు, ఇపుడు సంగమేశ్వరం గుర్తుకు వచ్చిందని ఎద్దేవా చేశారు. వైసిపి ప్రభుత్వంలో సంగమేశ్వరం నిర్లక్ష్యం చేశారని విమర్శ చేసేముందు మీరేమి చేశారో చెప్పాలన్నారు. గుడి రాజకీయాలను మానుకోకుంటే తమ కార్యక్రమం కూడా నవంబర్ 14న నిర్వహిస్తామని తాము ముందే చెబుతున్నామని, ఈవంకతో వైసిపి ప్రభుత్వం అడ్డుకుంటున్నదని ప్రచారం చేస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. ఈసమావేశంలో వైసిపి వైద్యవిభాగం అధ్యక్షులు బత్తుల అశోక్‌కుమార్‌రెడ్డి, వైస్‌ఎంపిపి రవికుమార్‌రెడ్డి, లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం చైర్మన్ పామర్తిమాధవరావు, సలీంభాషా, పటేల్, ఎఎంసి వైస్‌చైర్మన్ హరిబాబు,నాగేశ్వరరెడ్డి వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజాసంకల్పయాత్రకు ఐదు వసంతాలు

**90 శాతం హామీలు అమలు చేసిన నేత జగన్**
**రాజశేఖరరెడ్డికి వైసీపీ నేతల ఘననివాళి**

**విశాలాంధ్ర-గిద్దలూరు :** ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి ప్రజా సంకల్ప యాత్ర మొదలు పెట్టి ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకోవడంతో దానికి సంఘీభావం తెలియజేస్తూ ఆదివారం గిద్దలూరు నగర పంచాయతీలోని వైయస్సార్ సెంటర్‌లో గల మహానేత వైయస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే అన్నా రాంబాబు ఆదేశాల మేరకు పార్టీ కార్యాలయంలో వైసీపీ నాయకులు కేక్ కట్ చేసి, స్వీట్స్ పంచి సంబరాలు జరుపుకున్నారు. వైసీపీ నాయకులు మాట్లాడుతూ జగన్ పతిపక్షంలో ఉన్నప్పుడు ప్రజా సమస్యలు తెలుసుకోవడానికి, పేదల జీవితాలు నేరుగా చూడటానికి ప్రజా సంకల్పయాత్ర మొదలుపెట్టి నేటికీ ఐదు సంవత్సరాలు పూర్తి అయ్యాయన్నారు. దివంగత నేత రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి, నివాళులు అర్పించిన అనంతరం, ప్రజా సంకల్పయాత్రలో విశేషాలు... ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను గుర్తు చేసుకోవడం మన కర్తవ్యమన్నారు. ఈ దేవాలయం లాంటి అసెంబ్లీలో ప్రజా సమస్యలను ప్రస్తావించే అవకాశం రావడం లేదని, అసెంబ్లీ నుండే బయటకు వచ్చినటువంటి ఒక గొప్ప నేత అన్నారు. ఆ సందర్భంలో ప్రజా సంకల్పయాత్రకి రూపకల్పన చేసి ప్రతి ఊరు, వాడ, మండలం, రాష్ట్రంలో ఉన్నటువంటి 124 నియోజకవర్గాల్లో బహిరంగ సభలు పెట్టి, వందలాది సామజిక వర్గాలతో భేటీలు పెట్టి, కోట్ల మంది ప్రజలను నేరుగా కలిసి, పేద ప్రజల గుండె చప్పుడు నేరుగా విని నవరత్నాలు అనే ఒక గొప్ప పథకాలకు రూపకల్పన చేసిన నాయకుడుజగన్ అన్నారు. పేద ప్రజల అభ్యున్నతే ధ్యేయంగా సాగినటువంటి పాదయాత్ర సుమారుగా 3,648 కిలో మీటర్లు దేశంలో ఏ నాయకుడు చేయలేనటువంటి సాహసం జగనన్న చేసారన్నారు. ఆ ప్రజా సంకల్పయాత్ర అడుగు దేశ రాజకీయాల్లోనే అది ఒక పెను సంచలనమన్నారు. దాన్ని స్ఫూర్తితో రూపొందినటువంటి ఈ నవరత్నాల కార్యక్రమాలు.. ప్రజలు పెద్ద ఎత్తున 151 సీట్లతో అధికారం ఇచ్చి.. ప్రజా సంక్షేమ పాలనకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ప్రభుత్వం వచ్చిన తరువాత 90 శాతం హామీలను నెరవేర్చిన ఘనత జగన్మోహన్‌రెడ్డిదేనన్నారు. ప్రజలందరు ఆత్మ విశ్వాసంతో, సంతోషంగా ఉన్నారని, మరో సంవత్సరన్నర కాలంలో మిగతా హామీలను సైతం పూర్తి చేసి.. దేశ చరిత్రలోనే 100కు 100 హామీలను పూర్తి చేసినటువంటి నాయకుడుగా జగన్మోహన్‌రెడ్డి చరిత్ర సృష్టించబోతున్నారని తెలిపారు. రాబోయే రోజుల్లో ప్రతి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు, కార్యకర్త కూడా మరింత చిత్తశుద్ధితో, మరింత క్రమశిక్షణతో, మరింత పట్టుదలతో పనిచేసి ఎమ్మెల్యే అన్నా రాంబాబుని అత్యధిక మెజార్టీతో గెలిపించడంతో పాటు జగన్మోహన్‌రెడ్డికి 175కు 175 కానుకగా ఇద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైసీపీ ముఖ్య నేతలు, ఎంపీపీ, జడ్పీటీసీ సభ్యులు, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కార్పొరేషన్ డైరెక్టర్‌లు, నగర పంచాయతీ కౌన్సిలర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## గొప్ప కమ్యూనిస్ట్ యోధుడు 'మిడసల'

**వర్ధంతి సభలో ప్రముఖుల ఘననివాళి**

**విశాలాంధ్ర-ఒంగోలు :** సుదీర్ఘకాలం బడుగు బలహీనవర్గాల అభ్యున్నతికి పాటుపడిన పేదల పక్షపాతి కమ్యూనిస్టు పార్టీ యోధుడు మిడసల వెంకటసుబ్బయ్య 20వ వర్ధంతి సందర్భంగా శాంతినగర్ నందు శ్రీ నాగినేని నరసింహారావు మెమోరియల్ ఆర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు మిడసల మల్లికార్జునరావు ఆధ్వర్యంలో సంస్మరణ సభ జరిగింది. తొలుత వివిధ రంగస్థలం సాహిత్య సంస్థల ప్రతినిధులు ఆయన విగ్రహానికి పుష్ప మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సభా కార్యక్రమానికి అధ్యక్షత వహించిన శ్రీకృష్ణ దేవరాయ సాహిత్య సాంస్కృతిక సేవాసమితి అధ్యక్షులు కుర్రా ప్రసాద్ బాబు మాట్లాడుతూ నేషనల్ టుబాకో కంపెనీలో పని చేసిన 5వేల మంది కార్మికులకు నాయకత్వం వహించి కార్మికుల సంక్షేమం కోసం జీవితాంతం పోరాడిన కమ్యూనిస్టు యోధుడు ప్రజల మనిషి మిడసల వెంకటసుబ్బయ్య అని ఆయన జీవితం అందరికీ ఆదర్శప్రాయం అన్నారు. అల్లూరు ఎంపీటీసీ మిట్నసల శాంతారావు మాట్లాడుతూ అట్టడుగు వర్గాల సంక్షేమం కోసం ఎన్నో ప్రజా ఉద్యమాలకు నాయకత్వం వహించి వారు బ్రతుకుల్లో వెలుగు రేఖలు నింపేందుకు శక్తివంచన లేకుండా కృషి చేసిన అవిశ్రాంత యోధుడు మిడసల వెంకట సుబ్బయ్యను స్మరించుకోవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. నాగినేని నరసింహారావు మెమోరియల్ ఆర్ట్స్ అసోసియేషన్ కార్యదర్శి కలమాల రాఘవులు మాట్లాడుతూ జిల్లాలో కమ్యూనిస్టు పార్టీ ద్వారా బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన నిస్వార్థ సేవకుడు మిడసల వెంకటసుబ్బయ్య లేనిలోటు పూడ్చలేనిదని ఆయన అన్నారు. లలిత కళా అకాడమీ అధ్యక్షులు డాక్టర్ సంత వేలూరి కోటేశ్వరరావు శ్రీ నాగినేని నరసింహారావు మెమోరియల్ ఆర్ట్స్ అసోసియేషన్ ప్రతినిధులు చిడితోటి బాబురావు, కొప్పోలు వెంకటేశ్వర్లు దర్శి రాజేష్ దామవరపు ముసలయ్య పాల్గొన్నారు.

## జననేత పాదయాత్రలో భాగస్వామై...

**విశాలాంధ్ర-నాగులుప్పలపాడు :** ప్రజా సమస్యలు తెలుసుకొని వారి బాధలు తీర్చాలని మహానేత ఆశయాలు సాధించడానికి జననేత వైఎస్.జగన్మోహన్‌రెడ్డి చేపట్టిన ప్రజా సంకల్ప పాదయాత్ర ప్రారంభమై నేటికి 5 ఏళ్ళు పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా ఆ జననేతతో అడుగులో అడుగేస్తూ నడిచిన ప్రజా నాయకుడు బుల్లెట్ కృష్ణారెడ్డి నాటి పాదయాత్ర తాలూకా గురుతులను నెమరేసుకుంటూ జననేత మహా పాదయాత్రలో తాను భాగస్వామి నైనందుకు సంతోషంగా ఉందని రాష్ట్ర వైద్య విభాగ ప్రధాన కార్యదర్శి నల్లమలపు కృష్ణారెడ్డి అన్నారు. రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి నివాళులు అర్పించారు. సుధాకర్ బాబు, ఇస్తర్ల అంజయ్య, చిన్నం సురేష్, ఘట్టమనేని అశోక్, పొట్టేటి అశోక్, పాద పవన్ పాల్గొన్నారు.

## స్థానికులకే ఉపాధి కల్పించాలి

**మార్బుల్స్, టైల్స్, గ్రానైట్ వర్కర్స్ యూనియన్ కార్యవర్గం**

**విశాలాంధ్ర-మార్కాపురం :** మార్బుల్స్,టైల్స్, గ్రానైట్ వర్కర్స్ యూనియన్ సభ్యుల సమావేశం ఆదివారం స్థానిక పూల సుబ్బయ్య శాంతి భవన్‌లో జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా ఏఐటీయూసీ సీనియర్ నాయకులు అందె నాసరయ్య హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్బుల్స్, టైల్స్, గ్రానైట్ నిర్మాణ పనులు రాజస్థాన్, ఇతర ప్రాంతాల వారికి గాకుండా స్థానికులకే ఇచ్చే విధంగా టైల్స్ యాజమానులు సహకరించాలని కోరారు. ఇతర ప్రాంతం వాళ్లకు పనులు అప్పజెప్పడం ద్వారా స్థానికంగా వుండే కార్మికులు ఉపాధి కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. యజమానులతో స్నేహ సంబంధాలు కొనసాగిస్తూ ఉండాలని నాసరయ్య కార్మికులకు సూచించారు. అలాగే సమస్యల పరిష్కారం కోసం ఐక్య ఉద్యమాలు చేపట్టాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా ఎఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి ఎస్ కె.కాశిం, మార్బుల్స్, టైల్స్, గ్రానైట్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఎస్ కె ఖలీల్ పాల్గొన్నారు.

**నూతన కమిటీ...** మార్కాపురం ఏరియా మార్బుల్స్, టైల్స్, గ్రానైట్ వర్కర్స్ యూనియన్(ఎఐటీయూసీ) నూతన కమిటీ ఎన్నికయింది. గౌరవ అధ్యక్షులుగా అందె నాసరయ్య, అధ్యక్షులుగా ఎస్‌కె మాబాష, ఉపాధ్యక్షులుగా ఎస్‌కె ఇస్మాయిల్, జి.వెంకటేశ్వరరెడ్డి (వెంకట్) కార్యదర్శిగా వి అనిల్ కుమార్, సహాయ కార్యదర్శులుగా బ్రహ్మం, సుభాని(మలేషియా),కోశాధికారిగా పఠాన్ సుభానితో పాటు మరో 23 మంది కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారు.

## ఆలయాల్లో మారెళ్ల పూజలు



**విశాలాంధ్ర నాగులుప్పలపాడు :** మద్దిపాడు మార్కెట్ కమిటీ యార్డ్ చైర్మన్‌గా నియమితులైన మారేళ్ల బంగారు బాబు సంతనూతలపాడులో జరిగే అభినందన సభకు తరలి వెళు తున్న సందర్భంగా మండలం లోని ఓబన్నపాలెం గ్రామంలోని రాములవారి గుడి, ఆంజనేయస్వామి గుడిలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ అభినందన సభ ఓబన్నపాలెం మాజీ సర్పంచ్ ఓక్కింటి శ్రీనివాసరావు, నాగులుప్పలపాడు గ్రామ సర్పంచ్ హెప్సి రాణి, సొసైటీ మాజీ అధ్యక్షులు మండవ ప్రసాద్, వైసిపి నాయకులు ఈమని అంజిరెడ్డి కొత్తకోట యోహాను కాటూరి ఆదియ్య, మధు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తల ఆధ్వర్యంలో భారీ ర్యాలీతో బయలుదేరి నాగులుప్పలపాడు బస్టాండ్ సెంటర్ లోని వైయస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

**మారెళ్ళకు మున్నంగి అభినందన :** మద్దిపాడు ఏఎంసీ చైర్మన్‌గా ఎన్నికైన మారెళ్ళ బంగారు బాబుకు ఉప్పుగుండూరు ఎంపీటీసీ సభ్యుడు మున్నంగి వెంకట్రావు అభినందన తెలిపాడు. తన చిన్ననాటి స్నేహితుడు అయిన ఏఎంసి చైర్మన్‌గా పదవి దక్కటం అభినందనీయం అని అన్నారు. ఆమేరకు ఆయన బంగారు బాబుకు పుష్పగుచ్ఛం అందించారు.

## బ్రిలియంట్ సావినీర్ ఆవిష్కరణ

**విశాలాంధ్ర-ఒంగోలు :** నేటి ప్రపంచం అంతా టెక్నాలజీతో నడుస్తోందని, ప్రతిఒక్కరు కంప్యూటర్ నాలెడ్జ్ కలిగి ఉండాలని, లేకపోతే అంతా గజి బిజీగా ఉంటుందని మాజీ ఉప రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు అన్నారు. బ్రిలియంట్ కంప్యూటర్ సంస్థ 27 వసంతాలు దిగ్విజయంగా పూర్తి అయిన శుభతరుణం పురస్కరించుకుని ఏర్పాటు చేసిన బ్రిలియంట్ సావనీర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న వెంకయ్యనాయుడు బ్రిలియంట్ సంస్థ 27 వసంతాలుగా చేస్తున్న శిక్షణ , సేవా కార్యక్రమాలపై మాట్లాడుతూ వేలాదిమందికి కంప్యూటర్ శిక్షణ ఇవ్వడమే కాకుండా, ఉపాధి అవకాశాలు చూపిస్తూ, సమాజ శ్రేయస్సు తమ శ్రేయస్సుగా భావిస్తూ, మంచి కార్యక్రమాలు చేస్తూన్న మంచి మనస్సున్న బ్రిలియంట్ సంస్థ అధినేత డాక్టర్ న్యామత్, డాక్టర్ తహూర దంపతులిద్దరిని అభినందించారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్‌లో కూడా మరిన్ని సమాజ శ్రేయస్సుకి ఉపయోగకరమైన కార్యక్రమాలు చేయాలని సూచించారు.

## ఒంటరి మహిళకు నిత్యావసరాల పంపిణీ

**విశాలాంధ్ర-మార్కాపురం టౌన్ :** హోంగార్డు చెన్నుపల్లి కాశయ్య ఆధ్వర్యంలో ఒంటరి మహిళకు నిత్యవసర సరుకులను ఆదివారం పంపిణీ చేశారు. తర్లుపాడు మండలంలోని తుమ్మలచెరువు గ్రామానికి చెందిన షేక్. కాసింబికి ఒక కుమార్తె వీరిద్దరూ వారికి వచ్చే పింఛన్ మీద ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. కనీసం ఉండడానికి ఇల్లులేక రేకుల షెడ్డులో నివాసం ఉంటూ వానకు తడుస్తూ, ఎండకు ఎండుతూ, చలికి వానకు చాలా ఇబ్బంది పడుతూ ఉన్న విషయాన్ని గమనించిన కరిష్మా అనే మహిళ తెలియజేయగా తక్షణమే స్పందించి దాతలు గోలమారి వెంకటరెడ్డి మరియు కటకం రాము ఆర్థిక సహాయ సహకారంతో కాసింబికి బియ్యము నిత్యవసర సరుకులు కూరగాయలు అందచేశారు. ఆర్థిక సహాయ సహకారాలు అందించిన కటకం రాము మరియు వెంకట్‌రెడ్డిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ భవిష్యత్తులో ఇలాగే దాతలు ఆర్థిక సహాయ సహకారాలు అందించినచో మరెన్నో సేవా కార్యక్రమాలు చేయడానికి సిద్ధంగా ఉన్నామని చెన్నుపల్లి కాశయ్య తెలియజేసినారు. ఎవరైనా దాతలు ఆర్థిక సహాయ సహకారాలు అందించాలన్నచో 9603580633 నెంబర్ని సంప్రదించాలని కోరారు. గోలమారి వెంకట్ రెడ్డి, చెన్నుపల్లి కాశయ్య ఇతరులు పాల్గొన్నారు.

## కోడిపందేల శిబిరంపై దాడి

**విశాలాంధ్ర-కొనకనమిట్ల :** మండలంలోని పెదారికట్ల పొలాల్లో ఆదివారం కోడిపందేల శిబిరంపై ఎస్సై ఫణిభూషణ్ ఆధ్వర్యంలో పోలీసులు దాడిచేశారు. తొమ్మిది మంది పందెం రాయుళ్లను అదుపులోకి తీసుకున్నారు. ఐదు కోడి పుంజులు, రూ. 9140, తొమ్మిది మోటార్ సైకిల్స్‌ను స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు. సోమవారం వారిని కోర్టులో హాజరు పంచనున్నట్టు తెలిపారు. హెడ్ కానిస్టేబుల్ శ్రీను పోలీస్ సిబ్బంది కొండయ్య ఆనంద్ గురవయ్య శివకేశవరెడ్డి హోంగార్డులు కనకారావు రమణలు ఉన్నారు.

## మహిళ అనుమానాస్పద మృతి

**విశాలాంధ్ర-బల్లికురవ :** మండలంలోని వైదన గ్రామానికి చెందిన గార్లపాటి మంగాయమ్మ (55)అనే వివాహిత ఆదివారం అనుమానాస్పద రీతిలో మృతిచెందింది. అద్దంకి బ్రాంచ్ కెనాల్‌లో శవమై తేలింది. బల్లికురవ ఎస్ఐ వేమన కథనం ప్రకారం వైదన గ్రామానికి చెందిన గార్లపాటి మంగాయమ్మ కనిపించడం లేదంటూ కుటుంబ సభ్యుల నుంచి ఆదివారం ఉదయం ఫిర్యాదు అందింది.అయితే అదే రోజు సాయంత్రానికి అద్దంకి బ్రాంచి కెనాల్ మార్టూరు పరిధిలో మంగాయమ్మ మృతదేహం లభ్యమైంది. అనుమానాస్పద మృతి కింద కేసు నమోదు చేసి, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం అద్దంకి ప్రభుత్వ వైద్యశాలకు తరలించినట్లు ఎస్సై వేమన తెలియజేశారు.

## ఓటు హక్కుకు పేర్లు నమోదు చేసుకోండి

**విశాలాంధ్ర,శింగరాయకొండ:** త్వరలో జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఓటు హక్కుకోసం తమ పేర్లు నమోదు చేసుకోవాలని కొండెపి నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచారంలో భాగంగా ఆదివారం ఉదయం శింగరాయకొండ పోలీస్‌స్టేషన్‌కు వెళ్లిన పోలీసుశాఖలో ఉన్న పట్టభద్రులు ఓటుహక్కు పొందదానికి రిజిస్టర్ చేసుకోవాల్సిందిగా సూచించారు. సిఐ రంగనాథ్, ఎస్ఐ ఫిరోజాఫాతిమాతో మాట్లాడిన ఆయన ఓటుహక్కు నమోదుకు సహకరించాలని కోరారు. అదేవిధంగా మండల కార్యాలయానికి వెళ్లిన ఆయన డిటి వెంకటేశ్వరరావుతో ఓటుహక్కు నమోదుకు సహకరించాలని కోరారు. ఇప్పటి వరకు శింగరాయకొండ మండలంలో ఆన్‌లైన్‌లో 1450, ఆఫ్‌లైన్‌లో 670మంది ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకున్నట్లు అధికారులు వరికూటికి వివరించారు. ఈకార్యక్రమంలో వరికూటి వెంట వైస్ ఎంపిపి రవికుమార్‌రెడ్డి, పటేల్, నున్నా బ్రహ్మయ్య, నాగేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

## ఏపీఎన్జీవో నూతన కార్యవర్గం

**విశాలాంధ్ర-కనిగిరి :** కనిగిరి తాలూకా ఏపీ ఎన్జీవో సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక కనిగిరి ఎన్జీవో భవనంలో ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నిక అధికారిగా పొదిలి తాలూకా ఏపీ ఎన్జీవో అధ్యక్షులు నారు శ్రీనివాసరెడ్డి వ్యవహరించారు. కనిగిరి తాలూకా ఏపీఎన్జీవో నూతన అధ్యక్షుడిగా టీవీ రమణారెడ్డి, అసోసియేటెడ్ ప్రెసిడెంట్‌గా షేక్ ఎండి రషీద్, వైస్ ప్రెసిడెంట్‌గా జి వెంకటస్వామి, ఎస్.కె రహమత్ బాషా, కె నాగ మల్లేశ్వర్‌రెడ్డి, టీ వెంకట్‌రెడ్డి సెక్రటరీగా ఎస్‌వి నరసింహారావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్ సుబ్బారెడ్డి, జాయింట్ సెక్రెటరీగా పివి కిరణ్ కుమార్, బి బాలకృష్ణ జి కృష్ణకుమార్ బి వెంకటసుబ్బయ్య ఎన్నిక అవటంతో పాటు మహిళా సెక్రెటరీగా ఎం ఎస్తేర్ రాణి ట్రెజరర్‌గా షేక్ హజ్రత్ అలీ ఎన్నికైనారు. ఈ క్రమంలో ఎన్నికైన కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన ప్రకాశం జిల్లా అధ్యక్షులు కూచిపూడి శరత్ బాబు మాట్లాడుతూ ఉద్యోగుల నిర్వహణలో సమస్య వస్తే పరిష్కరించడంలో ఐకమత్యంగా ఉండి బాధ్యతగా వాటిని పరిష్కరించుకోవాలన్నారు. రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా ఎస్ రాంప్రసాద్, రామలింగారెడ్డి ఎన్నికయ్యారు.

## వైద్య శిబిరానికి విశేష స్పందన



**విశాలాంధ్ర-టంగుటూరు :** అనంతవరంలో ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ అనిల్ కుమార్ నేతృత్వంలో ఆదివారం నిర్వహించిన మెగా కంటి వైద్య శిబిరం విజయవంతమైంది. వెలగపూడి, ఆలకూరపాడు, తేటుపురం, కాకుటూరివారిపాలెం గ్రామాలకు చెందిన సుమారు 400 మందికి నంద్యాల శాంతిరామ్ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి వైద్యుల బృందం కంటి పరీక్షలు చేశారు. శిబిరాన్ని అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు కె.కృషయ్య ప్రారంభించారు. ముఖ్య అతిథిగా ఎస్బిఐ రిటైర్డ్ చీఫ్ మేనేజర్ వై.కోటేశ్వరరావు హాజరయ్యారు. 40 మందికి ఈ నెల 10న నంద్యాల ఆస్పత్రిలో శస్త్రచికిత్స చేయనున్నారు. నరాల వైద్యులు డాక్టర్ అనిల్ సుమారు 120 మందికి నరాలకు సంబంధించిన చికిత్స అందించారు. అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ కె.అంజయ్య, ఉపాధ్యక్షుడు వై.కృష్ణారావు, కోశాధికారి వై.జయబాబు, సభ్యులు వై.రాజు, నవీన్, డాక్టర్ పాశ్వన్, రామలింగం, మిడసల బాలకోటయ్య, కల్లూరి బాలు, బ్యాంకు రిటైర్డ్ ఉద్యోగులు నాగేశ్వరరావు, రాకేష్ శర్మ, ఎలీషా, బ్యాంకు శ్రీనివాసరావు, ఎల్ఐసీ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# విశాలాంధ్ర బాపట్ల జిల్లా

## కార్తీక వనమహోత్సవ సమారాధన

**విశాలాంధ్ర-ఒంగోలు :** ఒంగోలులో ఆదివారం ఉదయం 10 గంటలకు వేమూరి లక్ష్మణ కళ్యాణ మండపంలో ప్రకాశం జిల్లా విశ్వబ్రాహ్మణ ఉద్యోగుల సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో కార్తీక వన సమారాధన కార్యక్రమం జరిగింది. ఉదయం వీరబ్రహ్మేంద్రస్వామి భక్త బృందం భక్తి గీతాలు ఆలపించారు. అనంతరం కార్తీక పూజా కార్యక్రమం జరిగినది. సంఘ సభ్యులందరూ కలిసి సాంప్రదాయ బద్ధంగా జెండా ఊరేగింపు జరిపించి జెండా ఆవిష్కరించారు. అనంతరం చిన్నారుల కూచిపూడి నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన తోలేటి శ్రీకాంత్ ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణ సంఘం ప్రతి సంవత్సరం కార్తీక వనమహోత్సవ సమారాధన పూజ కార్యక్రమం నిర్వహించటం మంచి పరిణామమని అలాగే భవిష్యత్తులో సంఘం మరిన్ని మంచి కార్యక్రమాలు తద్వారా సంఘ అభివృద్ధికి,సమాజ అభివృద్ధికి ఉపయోగపడేటట్లు కార్యక్రమాల నిర్వహణ జరగాలని సంఘ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎప్పుడూ అందిస్తానని తెలియజేశారు. అనంతరం 75 సంవత్సరాలు దాటిన వారిని, రిటైర్డ్ అయిన ప్రభుత్వ ఉద్యోగులకు ఘనంగా సన్మానించారు. నిర్వాహకులుగా విశ్వబ్రాహ్మణ ఉద్యోగుల సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు రావూరి లక్ష్మయ్య సంఘ ప్రధాన కార్యదర్శి గౌరిపాటి మాధవాచారి కోశాధికారి రంగు రంగనాయకులు, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఉద్యోగ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గౌరిపాటి ప్రభాకర్ ప్రకాశం జిల్లా విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీమతి గోనుగుంట రజిని బ్రహ్మేంద్ర కుమార్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఉద్యోగుల సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి తాళాబత్తుల శ్రీనివాసరావు తాళాబత్తుల శ్రీనివాసరావు విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు చేవూరి రామస్వామి ప్రకాశం జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు చెన్నుపల్లి శ్రీనివాసాచారి సంఘ ప్రధాన కార్యదర్శి సుతారం శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## విజయవాడ వనభోజనంలో పామూరు నేతలు

**విశాలాంధ్ర-పామూరు :** విజయవాడలో తెలుగుదేశం పార్టీ వారికి కార్తీక మాసం వనభోజనాల కార్యక్రమం కొత్తూరు తాడేపల్లి సమీపంలో బుద్దా వెంకన్న ఉద్యానవనంలో నిర్వహించారు. టిఎన్ఎస్‌వి ప్రకాశం జిల్లా కార్యదర్శి పోక నాయుడు పాల్గొని ప్రముఖులతో వనభోజనం చేశారు. పామూరు మండలంలోని కార్యకర్తలను అధినాయకులకు పరిచయం చేశారు. విజయవాడ తూర్పు శాసనసభ్యులు గద్దె రామ్మోహన్‌రావు రాష్ట్ర పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ నాగుల్ మీరా రాష్ట్ర తెలుగుదేశం అధికార ప్రతినిధి పట్టాభి మాజీ శాసనసభ్యులు బొండా ఉమా కార్పొరేటర్ చంటి విజయవాడ సెంట్రల్ తెలుగుదేశం నాయకులు కోగంటి రామారావు దేవరపు మాల్యాద్రి పాల్గొన్నారు. బుద్ధ వెంకన్న మాట్లాడుతూ ఈ రాష్ట్రాన్ని ఒక సైకో పరిపాలిస్తున్నాడని జగన్ రెడ్డి న్యాయవ్యవస్థకు ప్రజాస్వామ్యానికి విఘాతం కలిగించే విధంగా ప్రవర్తిస్తున్నాడని ఆ చర్యలను మనమందరము ఎటువంటి విభేదాలు లేకుండా ఎదిరించి ప్రజలతో మమేకమై చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిగా చేసేందుకు అహర్నిశలు పనిచేసే తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం తెచ్చేందుకు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## నేడు సైంటిఫిక్ సోషలిస్ట్ స్టడీ సర్కిల్ ప్రారంభం

**విశాలాంధ్ర-ఒంగోలు :** మహత్తర అక్టోబర్ విప్లవ 105వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఈ నెల 7న సైంటిఫిక్ సోషలిస్ట్ స్టడీ సర్కిల్‌ను ఒంగోలు సిపిఐ కార్యాలయంలో ప్రారంభించినునట్లు ఆ పార్టీ జిల్లా మాజీ కార్యదర్శి, జిల్లా విద్యా విభాగం కన్వీనర్ ఎం.వెంకయ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమం 7వ తేదీ సోమవారం ఉదయం 10 గంటలకు సిపిఐ జిల్లా కార్యాలయంలో ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. ముఖ్య అతిథులుగా మార్కిస్ట్, తత్వ శాస్త్ర, అర్థశాస్త్ర విశ్లేషకులు బి. తులసేంద్ర ప్రారంభిస్తారని తెలిపారు. ప్రత్యేక ఉపన్యాసకులుగా ఏఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి. ఓబులేసు హాజరవుతారని అన్నారు. 'అక్టోబర్ సోషలిస్ట్ విప్లవం- సమకాలిన ప్రపంచం' అనే అంశంపై సభ నిర్వహించినట్లు పేర్కొన్నారు. వామపక్ష అభిమానులు, కార్యకర్తలు, యువత, యువకులు, ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## ముస్లిం మైనార్టీ ఆర్గనైజేషన్ సెక్రటరీగా అబ్దుల్ రజాక్



**విశాలాంధ్ర-మార్టూరు :** తెలుగుదేశం పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముస్లిం మైనార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీగా మార్టూరుకు చెందిన షేక్ అబ్దుల్ రజాక్ ఎంపికయ్యారు. జాతీయ పార్టీ కార్యాలయంలో చంద్రబాబు సమక్షంలో ఆదివారం ప్రమాణ స్వీకారం చేశారు. పలువురు టీడీపీ నాయకులు అబ్దుల్ రజాక్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. రజాక్ మాట్లాడుతూ పార్టీకి పూర్వ వైభవం తెచ్చేందుకుప్రయత్నిస్తానని అన్నారు.

## వైసీపీ కార్యకర్తలు టీడీపీలో చేరిక

**విశాలాంధ్ర-గిద్దలూరు :** స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ దేశం పార్టీ ఇంచార్జ్,మాజీ ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి సమక్షంలో వైసీపీకి చెందిన కార్యకర్తలు ఆదివారం తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నాయి. బెస్తవారిపేట మండలం పెద్ద ఓబినేనిపల్లి పంచాయతీకి చెందిన వైసిపి నాయకులు, మాజీ సర్పంచ్ వెన్న కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ముత్తుముల సమక్షంలో టిడిపిలో చేరారు. వీరితో పాటు మాజీ సర్పంచ్ గోసిపోతుల ప్రభాకర్, ముగ్గురు వార్డు సభ్యులతో 200 మంది వైసీపీ కార్యకర్తలు టిడిపిలో చేరారు. అశోక్‌రెడ్డి వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. రాబోవు రోజుల్లో ప్రజావ్యతిరేక పాలన సాగిస్తున్న వైసీపీ ప్రభుత్వాన్ని గద్దెదించి వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుపుకోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలనీ పిలుపునిచ్చారు. వైసిపిని వీడి టీడీపీలో చేరిన మాజీ సర్పంచ్ గోచిపోతుల ప్రభాకర్, వార్డు మెంబర్లు పల్లా కొండయ్య, యరదేశి చిన్న బాలయ్య, చింతం రాజేశ్వరి, నాయకులు దాసరి వెంకటేశ్వర్లు, చింతం చిన్న కొండయ్య,కేతిబోయిన తిరుపాలు, చింతం చిన్న అంకాలయ్య,గోచిపోతుల సునాదరవు,యారదేశి చిన్న బాలయ్య, సుంకర వెంకటేశ్వర్లు, మున్నంగి గాలెయ్య, ఆర్లగడ్డ పౌలు, ఆర్లగడ్డ దావాలు, జి తిరుపాలు, నాలి గాలేయ్య, బండ్లమూడి పెద్దిరాజు, బండ్లమూడి వెంకటరాజు, పెద్ద సుబ్బయ్య, బండ్లమూడి అంకయ్య, బండ్లమూడి కాశయ్య, తెలిగోర్ల కాశయ్య తదితరులు పార్టీలో చేరారు. టీడీపీ మండల అధ్యక్షులు సొరెడ్డి మోహన్ రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు పూనూరు భూపాల్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి గుంటిక నరసింహ యాదవ్, ఆవుల శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

## వైఎస్సార్‌కు నివాళి

**విశాలాంధ్ర-టంగుటూరు :** ప్రజాసంకల్ప యాత్ర ఐదు సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా బస్టాండ్ సెంటర్లో వైఎస్ఆర్ విగ్రహానికి కొండేపి నియోజకవర్గ మాజీ ఇంచార్జ్ మాదాసివెంకయ్య వైయస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేకు కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. బొట్ల రామారావు బొట్టపాటి అరుణ దేవిడ్ కార్యకర్తలు పాల్గొన్నారు.